



- అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు
- ఉచిత ఇసుకతో ఊపందుకున్న గృహ నిర్మాణం
- ఉచిత గ్యాస్‌తో చిరు కుటుంబాలకు ఊతం
- అభివృద్ధి బాటలో గిరిజన గ్రామాలు
- విద్య, వైద్యం, మౌలిక వసతులకు పెద్దపీట
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు ప్రోత్సాహం
- ఇదీ ఏడాది కూటమి పాలన ప్రత్యేకత



కరడవలసలో కంటైనర్ ఆసుపత్రి

మన్యంలో ప్రగతి పరుగులు


శిమిడివలస రోడ్డు ఇలా..

పార్వతీపురం, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పార్వతీపురం మన్యం జిల్లా ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరంగా ఉంది. పేరుకే కొత్త జిల్లా. కానీ ఎక్కడా ఎటువంటి మార్పు కనిపించలేదు. ఎంతో కొంత అభివృద్ధి పనులు కనిపించాయి అంటే అదీ గతంలో టీడీపీ హయాంలో...విజయనగరం జిల్లాలో భాగంగా ఉన్నప్పుడే. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలూ గాడితప్పాయి. అభివృద్ధి పనులు అడుగు కూడా కదల్లేదు సరికదా జిల్లా మరింత వెనుకబాటుకు గురైంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వచ్చింది. పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి పూనుకుంది. ఒకవైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే వైసీపీ హయాంలో గాడి తప్పిన పాలనను సరిచేసే ప్రయత్నం చేసింది. అదే సమయంలో అనేక అభివృద్ధి పనులతో కూటమి తొలి ఏడాది పాలన నడిచింది.

పెరిగిన పింఛన్లు...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే సామాజిక భద్రత పింఛను ఒకేసారి రూ.వెయ్యి పెంచింది. అంతకుముందు మూడు నెలల పింఛను కలిపి అందించింది. రూ.1000 పెంచేందుకు వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్ల సమయం పట్టింది. కానీ సీఎం చంద్రబాబునాయుడు ఆర్థిక కష్టాలను భయపడకుండా మొదటి నెల నుంచే రూ.1000 పెంచారు. దీంతో వృద్ధాప్య, వితంతు పింఛను రూ.4వేలకు చేరింది. దివ్యాంగులకు ఇచ్చే పింఛనును రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచారు. కుటుంబంలో పింఛను తీసుకొనే భర్త చనిపోతే అతని భార్యకు నెలలోనే సామాజిక పింఛను అందించేలా కొత్తగా స్పౌజ్ కేటగిరీని అమలు చేశారు. జిల్లాలో మొత్తం 1,39,111 మంది పింఛనుదారులు ఉన్నారు. వీరికి రూ.59.32 కోట్లను నెల నెలా అందిస్తున్నారు.

ఉచితంగా సిలిండర్లు

కూటమి ప్రభుత్వంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు జీవన కష్టాలు తొలగాయి. ముఖ్యంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండడంతో వారిపై కొంత ఆర్థికభారం తగ్గించినట్లయింది. ఉచిత గ్యాస్‌కు సంబంధించి ముందుగానే నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీపం-2 పథకం ద్వారా లబ్ధిపొందిన

(మిగతా 6వ పేజీలో...)

హామీలు అమలు చేస్తున్నాం



ఏడాదిలో పాలనలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను విజయ వంతంగా అమలు చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తోంది. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాం. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. డోలీ మోతలు తప్పించేందుకు పక్కా రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. గిరిజన ప్రాంతాల్లో కంటైనర్ ఆసుపత్రులను ఏర్పాటు చేశాం. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. పాఠశాలల్లో విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా మధ్యాహ్నం భోజనం అందించేందుకు చర్యలు పూర్తయ్యాయి.

- గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి

రహదారులు నిర్మిస్తున్నాం



ఏడాదిలో కురుపాం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నాం. గోతులమయమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాం. రూ.33 కోట్లతో పీవీటీజీ గ్రామాలకు పక్కా రహదారులు నిర్మిస్తున్నాం. మధ్యలో నిలిచిపోయిన జలజీవన్‌మిషన్ పనుల పూర్తికి నిధులు మంజూరు చేయించాం. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా.

- తోయక జగదీశ్వరి, ప్రభుత్వ విప్

అభివృద్ధే లక్ష్యం



పార్వతీపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా. ఏడాదిలో పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. నియోజకవర్గంలో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సీతానగరం వంతెన నిర్మాణం, ములగ నుంచి బీటీ రహదారి పనులు చేపట్టాం.

- బోనెల విజయచంద్ర, ఎమ్మెల్యే, పార్వతీపురం

మోడల్‌గా తీర్చిదిద్దుతా..



పాలకొండ నియోజకవర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తా. ఏడాదిలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. గిరిజన ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నాం.

- నిమ్మక జయకృష్ణ, పాలకొండ ఎమ్మెల్యే

అమరావతికి 'మన్యం' నేతలు

పార్వతీపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం గురువారం అమరావతిలో 'సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో వేడుకలు నిర్వహించనుంది. భారీ బహిరంగ సభ కూడా నిర్వహించనున్నారు. అయితే ఈ వేడుకల్లో మన్యం నేతలు పాల్గొనున్నారు. ఇప్పటికే మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అమరావతికి బయల్దేరారు. ఏడాది పాలన సంబరాల్లో వారు భాగస్వాములు కానున్నారు.

తోటపల్లి పిల్ల కాలువలకు మహర్దశ

- వాటి అభివృద్ధికి నిధుల మంజూరు

గరుగుబిల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి పాత బ్యారేజీ పరిధిలోని కుడి, ఎడమ పిల్ల కాలువలకు మహర్దశ పట్టనుంది. వాటి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రావివలస పరిధిలోని ఎడమ కాలువకు సంబంధించి నాగూరు, దత్తివలస, కారివలస, రావివలస, వీరఘట్టం మండలం కంబవలస పరిధిలోని డిస్ట్రిబ్యూటర్ల అభివృద్ధి పనులకు రూ. 8.45 లక్షలు కేటాయించారు. కుడి కాలువకు సంబంధించి గదబవలస, కొత్తూరు, సాంబన్నవలస పరిధిలోని అభివృద్ధి పనులకు రూ. 7.08 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు యంత్రాల సహాయంతో సాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నారు. దీనిపై వీరఘట్టం నీటి పారుదలశాఖ జేఈ డీవీ రమణను వివరణ కోరగా..' కొద్ది నెలల కిందట ఉపాధి హామీ పథకంలో అంతంత మాత్రంగానే పనులు నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందేలా చర్యలు చేపడుతున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం.' అని తెలిపారు.

6లో
నేడు, రేపు
ఆర్టీసీ బస్ పాస్‌లకు బ్రేక్

జగన్నాథునికి జ్యేష్టాభిషేకం


పాలకొండలో పూజలందుకున్న ఉత్సవ మూర్తులు


సాలూరులో జగన్నాథునికి జ్యేష్టాభిషేకం చేస్తున్న దృశ్యం

సాలూరు రూరల్/పాలకొండ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సాలూరులో జగన్నాథుని ఆలయంలో బుధవారం వైభవంగా జేష్ఠాభిషేకం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, సాలూరు జమీందారు విక్రం చంద్రసన్యాసిరాజుతో రుత్వికులు వినయశర్మ, చైతన్య, రాకేష్ తదితరులు శాస్త్రోక్తంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, వరుణపూజలు చేయించారు. స్వామివారిని ఆలయం నుంచి బయటకు తీసుకొచ్చి అభిషేకాలు చేశారు. అనంతరం మళ్లీ జగన్నాథుని చీకటి గదిలోకి తీసుకెళ్లారు. ఈ నెల 27 నుంచి స్వామివారి దర్శన భాగ్యం కల్పించనున్నారు. రథయాత్రకు ముందు ఈ ప్రక్రియను చేపట్టడం ఆనవాయితీ. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్పీ భంజ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

- డివిజన్ కేంద్రం పాలకొండలోని జగన్నాథస్వామి ఉత్సవాలకు బుధవారం అంకుర్పారణ జరిగింది. స్వామికి ఘనంగా జ్యేష్టాభిషేకం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గర్భగుడి నుంచి బయటకు తీసుకొచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను చీకటి గదికి తరలించారు. ఈ నెల 26న రథంపై చక్ర ప్రతిష్ఠ కార్య క్రమం నిర్వహిస్తారు. ఆ రోజు సాయంత్రం నుంచి జగన్నాథస్వామి ప్రత్యేక దర్శనం ఇవ్వనున్నారు. 27 నుంచి రథయాత్ర ప్రారంభం కానుంది.

రాత్రి వరకూ టీచర్ల కౌన్సెలింగ్


రాత్రి పదిన్నర గంటల వరకు జడ్పీ కార్యాలయం వద్ద వేచి ఉన్న ఉపాధ్యాయులు

సాలూరు రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఎస్జీటీ బదిలీల ప్రక్రియ బుధవారం రాత్రి 10.30 గంటల వరకు కొనసాగింది. ఉదయం సీరియల్ నెంబర్ 148 వరకు సజావుగానే ప్రక్రియ సాగింది. ఆ తర్వాత స్పౌజ్ కోటాలో పాఠశాల ఎంపిక విషయమై వాగ్వాదం జరిగింది. దీంతో కౌన్సెలింగ్ నిలిచిపోయింది. ఈ విషయమై సీఎస్ఈ నుంచి స్పష్టత రావడంతో మళ్లీ కౌన్సెలింగ్ పునఃప్రారంభమైంది. సీరియల్ నెంబర్ 1 నుంచి 800 వరకు కౌన్సెలింగ్ జరపాలని తొలుత భావించారు. సమయాభావం వల్ల సీరియల్ నెంబర్ 1 నుంచి 500 వరకు కౌన్సెలింగ్ చేపట్టారు. పలువురు తమకు నచ్చిన ప్రాంతాల్లో పాఠశాలలను ఎంపిక చేసుకున్నారు. కాగా సీరియల్ నెంబర్ 501 నుంచి గురువారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

సర్వే వేగవంతం చేయాలి
- ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో యశ్వంత్ కుమార్‌రెడ్డి
5లో
ప్రభుత్వ భూమిపై
రిటైర్డ్ వీఆర్వో కన్ను

11 రహదారుల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

అనుమతులిచ్చిన అటవీ శాఖ

పార్వతీపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదకొండు రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులిచ్చింది. బుధవారం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన వర్చువల్ విధానంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు రోడ్ల నిర్మాణాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కురుపాం మండలంలో సందిగూడ-కాగుమానుగూడ (820 మీటర్లు), కాగుమానుగూడ నుంచి సాదిదంగు (820 మీటర్లు), పొద్దీన-సాలమానుగూడ (1320 మీటర్లు), సాలమానుగూడ - చాపరాయిగూడ (1300 మీటర్లు), దాముగూడ-చినంటుజోల (815 మీటర్లు), మంటికండ- దామూగడ (733 మీటర్లు), జేపులుపుట్టు -వైపులపుట్టి (1140 మీటర్లు), బాజారుగూడ - జేపులుపుట్టి (1120 మీటర్లు), తిత్తిరి-దొమ్మిడి (1208 మీటర్లు), దొమ్మిడి- గాలిమానుగూడ (1034 మీటర్లు), తిత్తిరి - గునుగుడ (1197 మీటర్లు) రహదారుల నిర్మాణానికి అనుమతులు జారీ అయ్యాయి. త్వరగా పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ కలెక్టర్లు శ్రీవాత్సవ, సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి, డీఎఫ్‌వో ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

గుంపులోకి మరొకటి

- గున్న ఏనుగు జననం
- తొమ్మిదికి చేరిన గజరాజుల సంఖ్య

సీతానగరం, జూన్11(ఆంధ్రజ్యోతి): పార్వతీపురం డివిజన్‌లో గజరాజుల సంఖ్య పెరిగింది. ఆ గుంపులో మరొకటి చేరింది. సీతానగరం మండలం కోటసీతారాంపురంలో గత మూడు రోజులుగా ఎనిమిది ఏనుగులు సంచరిస్తున్న విషయం తెలిసిందే. కాగా బుధవారం ఆ ప్రాంతంలోని తోటల్లో ఓ ఏనుగు పిల్ల ఏనుగుకు జన్మనిచ్చింది. దీంతో వాటి సంఖ్య తొమ్మిదికి చేరింది. తల్లి ఏనుగు, గున్న ఏనుగు చుట్టూ మిగతా గజరాజులు కాసేపు రక్షణగా నిలిచాయి. కోటసీతారాంపురంలో హల్‌చల్ చేస్తున్న ఏనుగులు పొలాల్లోని వరి విత్తనాలు, మామిడి చెట్లను ధ్వంసం చేస్తుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరోవైపు అవి ఎప్పుడు గ్రామాల్లోకి వస్తాయోనని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తక్షణమే వాటిని ఈ ప్రాంతం నుంచి తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా భామిని మండలంలో మరో నాలుగు ఏనుగులు సంచరిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా జిల్లాలో వాటి సంఖ్య 13కు చేరింది.

బడికి వేళాయే..

- నేడు పాఠశాలలు పునఃప్రారంభం
- ముగిసిన వేసవి సెలవులు



సాలూరు రూరల్/గరుగుబిల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు ముగిశాయి. నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కూడా సిద్ధమయ్యారు. విద్యార్థులు ఇకపై సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం చేయనున్నారు. మరోవైపు విద్యామిత్ర కిట్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 1708 వరకూ ఉన్నాయి. ప్రభుత్వ బడుల్లో 90వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారందరికి మధ్యాహ్నం భోజనం రుచికరంగా ఉండేందుకు మెనూలో పలు మార్పులు చేశారు. సన్నబియ్యంతో నేటి నుంచి రుచికరమైన భోజనమందించడానికి సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు జిల్లాలో పాఠశాలలకు 5,184 బస్తాల బియ్యాన్ని పంపిణీ చేశారు. 4,87,214 నోట్ పుస్తకాలు, 4,22,333 పాఠ్యపుస్తకాలు, 61,814 వర్క్‌బుక్‌లు, 89 వేల బ్యాగ్‌లు, 64 వేల బెల్ట్‌లు, బూట్లను మండలాలకు చేర్చారు. ఏకరూప దుస్తులు రావాల్సి ఉంది. వాటిని ఈ వారంలో పాఠశాలల్లో విద్యార్థులకందించనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల బ్యాగ్ బరువును తగ్గించింది. కాగా సూపర్ సిక్స్‌లో భాగమైన తల్లికి వందనం పథకం నేటి నుంచి అమలు కానుంది. పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఈ పథకంలో రూ.15 వేలను ప్రభుత్వం అందించనుంది.


సన్న బియ్యం బస్తాలను దించుతున్న దృశ్యం

నాగలి పట్టి.. దుక్కి దున్ని!

- రైతుగా మారిన కలెక్టర్
- ఘనంగా ఏరువాక పౌర్ణమి


దత్తివలసలో దుక్కి దున్నుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

గరుగుబిల్లి, జూన్11(ఆంధ్రజ్యోతి): నాగలి పట్టి.. దుక్కి దున్ని రైతు అవతారంలో సందడి చేశారు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్. ఏరువాక పౌర్ణమి సందర్భంగా దత్తివలసలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పొలంలో విత్తనాలు జల్లే ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురి రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించే రకాలను సాగు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధం చేశామని వెల్లడించారు. ఈ ఏడాది 75 వేల ఎకరాల్లో నవధాన్యాల సాగు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పంట పొలాల్లో ఫాంపాండ్స్ నిర్మాణాలతో పాటు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. బ్యాంకుల నుంచి రూ. 3,280 కోట్ల మేర రుణ సౌకర్యం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్‌పాల్ మాట్లాడుతూ.. ఖరీఫ్‌కు సంబంధించిన వ్యవసాయ సామగ్రిని రైతుసేవా కేంద్రాల్లో అందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి సాగుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ.. రైతులు పూర్తి విస్తీర్ణంలో నవధాన్యాలు వేసుకుని భూమిని సారవంతం చేసుకోవా లన్నారు. అనంతరం ప్రకృతి సాగులో ప్రతిభ కనబర్చిన ఆదర్శ రైతులను దుశ్శాలువాలతో సన్మానించారు.



తెర్లాం: నెమలాంలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బొబ్బిలి రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టనున్న మెటీరియల్ కంపోనెంట్ పనులకు బుధవారం బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే బేబీనాయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.10.83 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు, బీటీ రోడ్లు, తదితర పనులను బొబ్బిలి మండలంలో చేపట్టనున్నట్టు తెలిపారు.

● తెర్లాం: నెమలాం గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బేబీనాయన బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, ఏఎంసీ చైర్మన్ వెంకటనాయుడు, మాజీ ఎంపీపీ ప్రతినిధి వెంకటేశ్వరరావు, పీఆర్‌జేఈ సత్యం, ఎమ్మార్వో హేమంత్‌కుమార్, ఎంపీడీవో రాంబాబు ఉన్నారు.

● బాడంగి: ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలోని 107 పనులకు సంబంధించి రూ.13కోట్ల 68 లక్షల 80వేలు మంజూరైనట్టు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. బుధవారం పాల్తేరు గ్రామంలో వాటికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

రూ.5.05కోట్లతో విద్యుత్ పనులు

బొబ్బిలి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో రూ.5.05కోట్లతో పలు విద్యుత్ సంబంధిత అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. బుధవారం స్థానిక రాజానగర్ కాలనీలో ఆయన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.54.84 లక్షలతో 11అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, రూ.4.5కోట్లతో ఆరు ఫీడర్లను విడదీసే పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, టీడీపీ నేతలు ఎ.భాస్కరరావు, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సన్న బియ్యం ప్యాకెట్లకు క్యూఆర్ ట్యాగ్

విజయనగరం కలెక్టరేట్, జూన్11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు ఈ నెల నుంచి ప్రతి పాఠశాలకు ఫైన్ క్వాలిటీ సన్నబియ్యం పంపిణీ చేపట్టడం జరుగుతుందని జేసీ సేతు మాధవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25 కేజీల బ్యాగ్‌లు చొప్పున అందిస్తున్నామన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి బ్యాగ్‌కు క్యూఆర్ కోడ్ కలిగిన ట్యాగ్‌ను జతపరుస్తూ స్కూల్, హాస్టల్స్ ఐఎంఎంఎస్ ఐఎన్‌బీ యాప్ ద్వారా స్కాన్ విధానంలో పంపిణీ చేస్తామన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

బొబ్బిలి రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ శంబంగి లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో పి.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రఘువంశీ, ఎంఈవో వాసుదేవరావు, వ్యవసాయ అధికారి శ్యామ్‌సుందర్ మాట్లాడారు. కోటసీతారామపురం సమీపంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపు కదలికలపై నిఘా పెట్టి, మండల పరిధిలోకి రాకుండా జాగ్రత్త తీసుకోవాలని ఎంపీపీ అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

యోగా జీవితంలో భాగం కావాలి

బొబ్బిలి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): యోగాసనాలు ప్రతిఒక్కరి నిత్య జీవన విధానంలో భాగం కావాలని మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లాలం రామలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఆసనాలు వేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

నీచ రాజకీయాలు తగదు

బొబ్బిలి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలకు ఒడిగడుతోందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆరోపించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గొలగాని రమాదేవిపై అవిశ్వాసం పెట్టడాన్ని ఆయన తప్పుబడుతూ బుధవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. 21 మంది కౌన్సిలర్లను ప్రజలు గెలిపిస్తే వారిలో సగం మందిని పలు రకాల ప్రలోభాలతో లోబరుచుకోవడం సిగ్గుచేటన్నారు.

సత్ప్రవర్తన అలవరచుకోవాలి

రేగిడి, జూన్11 (ఆంధ్రజ్యోతి): అందరూ సత్ప్రవర్తన అలవరచుకోవాలని పలువురు ఆధ్యాత్మిక వేత్తలు అన్నారు. మండలంలో రేగిడి దత్తపీఠంలో బుధవారం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని స్థానిక దత్తపీఠ కార్యానిర్వాహక అధ్యక్షుడు కిమిడి సూరపనాయుడు, రవిశంకర్ ఆధ్వర్యంలో దత్త జ్ఞాన బోధసభ నిర్వహించారు. కార్యక్రమంలో సామంతులు దామోదరరావు, ఎన్‌వీరమణ, చందక సింహాచలం, గొర్లి దామోదరరావు, కె.రామ్మోహనరావు, దత్తపీఠం కన్వీనర్ రుంకు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పైడిమాంబ ఆలయంలో చండీయాగం

విజయనగరం రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడిమాంబ ఆలయంలో బుధవారం జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా చండీయాగాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని వనంగుడి, మూడులాంతర్ల వద్ద చదురు గుడిలో హోమాన్ని నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

● మంత్రి కొండపల్లి శ్రీనివాస్



దత్తిరాజేరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

బొండపల్లి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులాంటివని ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. దేవుపల్లి గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలికా అప్‌గ్రేడ్ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ.2.12 కోట్ల సమగ్ర శిక్ష నిధులతో నిర్మిస్తున్న ఈ భవనం జనవరి నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు వంద కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, అనంతరం గ్రామస్థుల నుంచి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరిందని, నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎ.రామారావు, తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, ఎంపీడీవో జి.గిరిబాల, పీఆర్ జేఈ పి.అప్పల నాయుడు, ఏఎంసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పీవీవీ గోపాలరాజు, కోరాడ కృష్ణ పాల్గొన్నారు.

చేతల ప్రభుత్వమిది..

● దత్తిరాజేరు: కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సాధ్యమని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని పునరుద్ఘాటించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కాలేజీ వసతి భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం కేజీబీవీని తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్ సదుపాయాన్ని పరిశీలించారు. ఆయన వెంట సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎ.రామారావు, ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బోడసింగి సత్తిబాబు, మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి, మహిళా అధ్యక్షురాలు గేదెల మంగమ్మ, తహసీల్దార్ పి.విజయభాస్కర్, ఎంపీడీవో వై.వి.రాజేంద్రప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ



సారికలో రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అదితి

విజయనగరం రూరల్, జూన్11 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం విజయనగరం మండలం సారిక, చెల్లూరు గ్రామాల్లో పల్లె పండుగలో ఏర్పాటైన రోడ్లను ఆమె ప్రారంభించారు. అలాగే నగర పరిధిలోని నగరపాలక సంస్థ జనరల్ ఫండ్‌తో చేపట్టనున్న రోడ్డు, కాలువ పనులకు కెఎల్ పురంలోని రెవెన్యూ కాలనీలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ, డివిజన్ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి కృషి జరుగుతోందన్నారు. ప్రజాదర్బార్‌లో కూడా రోడ్లు, కాలువలు వంటి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరిన నేపథ్యంలో దశల వారీగా ఆయా పనులు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంటా వెంకటరావు, మండల ఇంజినీర్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

15 డివిజన్లలో శంకుస్థాపనలు

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ నుంచి 15 వ డివిజన్‌లలో రోడ్లు, కాలువలు, ఇతరత్రా పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు, టీడీపీ డివిజన్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం



బ్రేకర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, జూన్1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీకాకుళం రోడ్డులో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ బ్రేకర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలకు సైతం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు సంబంధిత మంత్రితో మాట్లాడానన్నారు. కొత్తగా రూ 83.96 లక్షలతో 20 సబ్‌స్టేషన్లు మంజూరు చేయించానన్నారు. త్వరలో స్థల పరిశీలన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో జి.ఆశయ్య, డీఈఈ పణీంద్రకుమార్, ఏఈలు కుమార్, సురేష్‌బాబు, తహసీల్దార్ ఎం.రాజశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నంది సూర్యప్రకాశరావు, గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, శాసపు రమేశ్‌కుమార్, పిల్లా సత్యంనాయుడు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

రాజాం, జూన్11 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. మంగళవారం కంచరాం, ఒమ్మి సచివాల భవనాలు, గార్రాజు చీపురుపల్లిలో హెల్త్ సెంటర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సోపేరులో తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి సేవలు తీసుకురావాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో వంగా వెంకటరావు, మాడుగుల జయరాం, నంది సూర్యప్రకాశరావు, గురవాన నారాయణరావు, రౌతు వెంకటరమణ, పొన్నాడ భీమేశ్వరరావు, బీజేపీ నాయకులు కోటగిరి నారాయణరావు, వల్లూరు గణేశ్, ఉర్లాపు పోలిరాజు. ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● వంగర: టీడీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవారం సంగాం, మద్దువలస, రుషింగి, బంగారువలసల్లో రహదారుల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వాటిని ప్రభుత్వం గుర్తించి వాటిని క్రమంగా అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి పక్కా రహదారి, సాగు, తాగునీరు అందించడమే ధ్యేయమన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్నా మన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొత్స వాసుదేవరావు, పైల వెంకటరమణ, ఎల్.కృష్ణమూర్తి, మోహనరావు తదితరులున్నారు.

నేడు రామతీర్థంలో యోగాంధ్ర

నెల్లిమర్ల, జూన్11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామతీర్థంలోని కల్యాణ మండపం ఆవరణలో ఈ నెల 12న జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జేసీ సేతు మాధవన్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. కార్యక్రమం విజయవంతానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.రామకృష్ణరాజు, తహసీల్దార్ బి.సుదర్శనరావు, నగర పంచాయతీ కమిషనర్ ఎ.తారక్‌నాథ్, టూరిజం అధికారులు పాల్గొన్నారు.

100, 112 కాల్స్‌పై స్పందించాలి: ఎస్పీ

విజయనగరం క్రైం, జూన్11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పోలీసు అధికారులు డయల్-100, 112 కాల్స్‌పై తక్షణమే స్పందించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. ఆంధ్ర పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ సీతారాం డయల్-100, 112 కాల్స్‌కు సకాలంలో స్పందించి ఘటన స్థలానికి చేరుకుని రహదారి ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన ఇరువురు ప్రాణాలు కాపాడి ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించిన నేపథ్యంలో ఆయన్ని ఎస్పీ అభినందించారు. జూన్ 10న రాత్రి 8 గంటల సమయంలో బిరసాడవలస సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ జాతీయరహదారిపై ప్రమాదం జరిగిందని వివరించారు. ఇదే స్ఫూర్తితో డయల్ 100 కాల్స్‌కు అధికారులు స్పందించాలని ఆయన ఆదేశించారు.

ప్రతి హామీ అమలు చేస్తాం



నాగలితో దుక్కి వేస్తున్న ఎమ్మెల్యే కళా

గుర్ల, జూన్11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తామని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. మండలంలో బుధవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ప్రతీ గ్రామంలోనూ పండగ వాతావరణం నెలకొంది. రైతులు ప్రజలు నీరాజనాలు పట్టారు. మండలంలోని శేషపుపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గుర్ల ఎన్టీఆర్ కాలనీలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. కస్తూరిబా గురుకుల పాఠశాలలో రూ.2.21 కోట్లతో అదనపు గదుల నిర్మాణానికి, జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.4.95 లక్షలతో కళావేదిక నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వల్లాపురం, శేషపుపేట గ్రామాల్లో రైతు సేవాకేంద్రం, పల్లెవందగ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జడ్పీటీసీ సభ్యుడు సీర అప్పలనాయుడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, ఆర్గనైజింగ్ జిల్లా సెక్రటరీ తిరుమలరాజు కిరణ్‌కుమార్, మండల పార్టీ కన్వీనర్ కిలారి సూర్యనారాయణ, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, రమేష్‌రాజు, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో శేషుబాబు పాల్గొన్నారు.

అభివృద్దే ధ్యేయంగా పాలన



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట రూరల్/జామి, జూన్11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం ఎస్.కోట పట్టణం,.. ధర్మవరంలో అభివృద్ధి పనులు, జామిలో రూ.1.40 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలోనాయకులు జి.ఎస్.నాయుడు, వర్రి రమణ, డోకుల చిన అచ్చెన్నాయుడు, వెలమసంఘ డైరెక్టర్ శ్రీలక్ష్మి, లగుడు తిరుపతి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

కొత్తవలస, జూన్11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం సాయంత్రం ఆమె మండలంలోని వియ్యంపేట పంచాయతీ కొట్టానవానిపాలెం, రామలింగపురం, వీరభద్రపురం పంచాయతీ ములగపాకవానిపాలెం గ్రామాల్లో రూ.50 లక్షలతో నిర్మాణం చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామసభల్లో ఆమోదం పొందిన వివిధ పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, టీడీపీ నాయకులు గొరపల్లి రాము, చింతలపాలెం సర్పంచ్ మాకెన సీతారామపాత్రుడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోళ్ల శ్రీను, నాయకులు యల్లపుసూరిబబాబు, రత్నాజీ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో స్మార్ట్ స్కిల్స్‌పై వర్క్‌షాప్

విజయనగరం రూరల్, జూన్11 (ఆంధ్రజ్యోతి): విజయనగరం నగర శివార్లలోని గురజాడ జేఎన్‌టీయూలో బుధవారం స్మార్ట్ స్కిల్స్ సెక్యూర్ ఫీచర్ అంశంపై ఒక్కరోజు వర్క్‌షాప్ జరిగింది. ఎస్‌బీఐ సహకారంతో వర్సిటీలోని నాన్ టీచింగ్ స్టాఫ్‌నకు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.జయసుమ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్.రాజేశ్వరరావు, డాకర్ హేమతో పాటు బ్యాంకు అధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

రామతీర్థంలో ఘనంగా జ్యేష్టాభిషేకం



రామచంద్రస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నెల్లిమర్ల, జూన్11 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్య క్షేత్రం రామతీర్థంలోని రామస్వామివారి దేవస్థానంలో బుధవారం జేష్ట శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని రామచంద్రస్వామి వారికి జేష్టాభిషేకాన్ని అర్చకులు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో నవకలశారాధన నిర్వహించారు. రామచంద్రస్వామికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పళ్లరసాలు, వివిధ నదీ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారికి నిత్య కళ్యాణోత్సవం నిర్వహించారు. దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు పాల్గొన్నారు.

విచారణపై వేతనదారుల అసంతృప్తి

శృంగవరపుకోట రూరల్, జూన్11 (ఆంధ్రజ్యోతి): అక్రమాలపై పాల్పడిన మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఏపీడీ పద్మజ బుధవారం చేపట్టిన విచారణపై వేతనదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేతన దారులు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ కుమారుడు రెండు చోట్ల ఉపాధి పనులు ఎలా చేశాడని ప్రశ్నించారు. ఎక్కడో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న యువకుడు మధ్యమధ్యలో ఉపాధి పనికి వచ్చి ఏడాదికి 100 పని ఎలాచేశాడని నిలదీశారు. ముషిడిపల్లికి చెందిన వేతనదారులకు రూ.160 చొప్పున వేతనం ఇస్తూ, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారుడు పని చేసిన జట్టుకు రూ. 240 ఎలా వేశారని ప్రశ్నించారు. ఏపీడీ పద్మజ మాత్రం మీరు చెప్పింది విన డానికి రాలేదని చెప్పడం ఎంతవరకు సమంజససమో చెప్పాలన్నారు. ఈ విచారణపై తమకు నమ్మకం లేదని కలెక్టర్, డ్వామా పీడీలకు ఫిర్యాదు చేస్తామన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి

గజపతినగరం, జూన్11 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అనుబంధ సంఘం బీకేఎంయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కండిపల్లి భీముడు, పురం అప్పారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.రత్నకుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రభుత్వ భూమిపై రిటైర్డ్ వీఆర్వో కన్ను

● 30సెంట్లు రూ.60 లక్షలకు బేరం

● విచారణ చేపట్టిన తహసీల్దారు



రిటైర్డ్ వీఆర్వో ఆక్రమించిన ప్రభుత్వ భూమి

మెంటాడ, జూన్11 (ఆంధ్రజ్యోతి): స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి అనుకుని 30 సెంట్ల ప్రభుత్వ భూమిపై మెంటాడకు చెందిన రిటైర్డ్ వీఆర్వో కన్నేశారు. దాన్ని రూ.60 లక్షలకు విక్రయించేందుకు బేరం కుదుర్చుకున్నాడు. తన 5 సెంట్ల జిరాయితీ భూమికి అనుకుని సర్వేనెంబర్ 188లో 30 సెంట్ల ఇరిగేషన్ శాఖకు చెందిన భూమి ఉంది. దాన్ని కాజేయాలన్న ప్రణాళిక సిద్ధం చేశాడు. సెంటు రూ.2 లక్షలు చొప్పున విక్రయానికి బేరం కుదిర్చేశాడు. ప్రభుత్వ భూమి అని తెలియని అవతలి వ్యక్తులు సదరు ప్రభుత్వ భూమిని పురోణీ చేసుకునే వరకు వెళ్లారు. ఈ విషయంపై తహసీల్దార్ అరుణకుమారి వద్ద ప్రస్తావించగా సర్వేయర్ నుంచి సమాచారం సేకరించామన్నారు. అక్కడ ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించానన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

కొత్తవలస, జూన్11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతపాలెం గ్రామానికి చెందిన కర్రి దివ్య(21) అదృశ్యమైందని తండ్రి కర్రి దేముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేశామని ఎస్‌ఐ హేమంత్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. దివ్య పదోతరగతి వరకు చదువుకుంది. కొద్దిరోజుల పాటు విశాఖ జిల్లా పెందుర్తి మండలం, చినముషిడివాడలో జనరిక్ మెడికల్ షాపులో పని చేసింది. ఉద్యోగం మానేసి ఇంటి దగ్గరే ఉంటోంది. గతనెల 28న ఇంటి నుంచి బయటకు వెళ్లింది. మళ్లీ తిరిగి రాలేదని తండ్రి దేముడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కుమార్తె కనిపించడంలేదని..

కొత్తవలస, జూన్11 (ఆంధ్రజ్యోతి): కుమార్తె కనిపించలేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ హేమంత్‌కుమార్ బుధవారం కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మండలంలోని చింతలపాలెం పంచాయతీ తాడివానిపాలెం గ్రామానికి చెందిన రాయల అనిత (21) తూర్పు గోదావరి జిల్లా అనపర్తికి చెందిన చేశెట్టి వెంకట సురేంద్ర ప్రేమించి 2023 సెప్టెంబర్ 30న వివాహం చేసుకున్నారు. వీరు ఇరువురు ఏడాది పాటు పాటు హైదరాబాద్‌లో కాపురం చేశారు. తర్వాత అక్కడ సురేంద్ర ఉద్యోగం మానేశాడు. మళ్లీ విజయవాడలో ఉద్యోగం కోసమని భార్యను., అనిత తల్లితండ్రులు ఇంటి వద్ద తాడివానిపాలెంలో ఉంచి సురేంద్ర వెళ్లాడు. విజయవాడలో సురేంద్రకు ఉద్యోగం రావడంతో తన భార్యను విజయవాడ పంపించాలని అత్తామామలకు చెప్పాడు. దాంతో వారు గతనెల 7న విజయవాడ వెళ్లేందుకు విశాఖ రైల్వే స్టేషన్‌లో అనితను ఎక్కించారు. అయితే తన భార్య విజయవాడ రాలేదని సురేంద్ర చెప్పడంతో అప్పటి నుంచి వెతుకుతున్నారు. ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో అనిత తల్లి సూరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మహిళలను కించపరచడం తగదు



పత్రికలు దహనం చేస్తున్న నాయకులు

చీపురుపల్లి/గరివిడి, జూన్11 (ఆంధ్రజ్యోతి): చీపురుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారిపై బుధవారం సాయంత్రం సాక్షి పత్రికలను కూటమి నాయకులు దహనం చేశారు. ముందుగా రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలన సాక్షి మీడియా అగౌరవపరుస్తోందన్నారు. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన సాక్షి మీడియా అసత్య ప్రచారాలు చేస్తూ రాష్ట్ర రాజధాని అమరావతి మహిళా లోకాన్ని కించపరచడం దారుణమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, విసినిగిరి శ్రీను, గద్దె అనురాగ్, ముల్లు రమణ, ముల్లు రమాదేవి, మహంతి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

యోగా పాటకు అవార్డు ప్రకటన

పార్వతీపురం, జూన్11 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా పాటకు అవార్డు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన టెలీ కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడారు. యోగా పాటను అర్థవంతంగా రచించి, సంగీతాన్ని సమకూర్చి చక్కగా పాడిన వారికి రూ.లక్ష వరకు బహుమతులు అందించనున్నట్టు తెలిపారు. జిల్లాలో రచయితలు, కవులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 14న జిల్లా కేంద్రంలో రిహార్సల్స్ నిర్వహిస్తామన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాల్లో నిర్వహించే యోగా కార్యక్రమాన్ని వాతావరణ దృష్ట్యా 12న రద్దు చేశామన్నారు. తిరిగి 17న నిర్వహించేందుకు యోచిస్తున్నామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డీఆర్వో కె.హేమలత పాల్గొన్నారు.

బీజేపీతో సుపరిపాలన




మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

బెలగాం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీజేపీ 11ఏళ్లుగా సుపరిపాలన అందిస్తోందని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ప్రచార రాష్ట్ర కార్యదర్శి సుహాసిని అన్నారు. మోదీ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బుధవారం స్థానిక ప్రైవేట్ కల్యాణ మండపంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోదీ పాలనపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వరరావు, ప్రచార రాష్ట్ర కార్యదర్శి సుహాసిని మాట్లాడుతూ మోదీ ప్రధాని ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో డా.యాళ్ల వివేక్, డా.రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయాలి

సీతంపేట రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పీఎం జుగా సర్వేను వేగవంతం చేసి పూర్తిచేయాలని ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సీతంపేట, భామిని మండలాల సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మండలాల్లో ఎంపికచేసిన గ్రామాల్లో పీఎం జుగా సర్వేను సకాలంలో పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల వివరాలను సర్వేలో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో జి.చిన్నబాబు, ఎంపీడీవోలు బీబీ మిశ్రో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



రామలింగేశ్వరుడు (ఫైల్)

వీరఘట్టం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరఘట్టంలో 110 సంవత్సరాల ఉణ్న రామలింగేశ్వరుడు గురువారం సాయంత్రం మృతిచెందారు. 110 సంవత్సరాలైనా ఎంతో ఆరోగ్యంగా ఉంటూ కనీసం కళ్లద్దాలు కూడా లేకుండా పేపర్ చదివే వాడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి వీరఘట్టంలోని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

నిరంతరం పర్యవేక్షణ అవసరం

పార్వతీపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహన్‌రావు అన్నారు. గంగరేగువలస పంచాయతీ స్వామినాయుడువలస గ్రామాన్ని ఆయన బుధవారం సందర్శించారు. గ్రామంలో ఆరోగ్య సర్వేలు జరిగిన తీరుపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. గంగరేగువలస సచివాలయం పరిధిలో మొత్తం 800 ఇళ్లకు పైగా సర్వే చేయగా, కొత్తగా రక్తపోటు 55 మంది, మధుమేహం 21 మంది, క్యాన్సర్ లక్షణాలతో ముగ్గురు నమోదైనట్టు గుర్తించారు. కార్యక్రమంలో కొమరాడ పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బీజేపీని విస్మరించడం తగదు

శృంగవరపుకోట రూరల్, జూన్11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన బీజేపీని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సముచిత స్థానం ఇస్తుంటే స్థానిక నియోజకవర్గంలో అందుకు భిన్నంగా జరుగుతోందని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎస్.కోటలో బీజేపీ నియోజకవర్గ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తమటపు రాముడు, లోకాభి రామకోటి, రాయవరపు ఆదిలక్ష్మి, చొక్కాకులు అప్పారావు, దాశరథి, చంద్ర శేఖర్, మరిస శ్రీను, కోన మోహన్, దొడ్డి సూర్యారావు మాట్లాడారు. నామినేటెడ్ పోస్టులు సైతం బీజేపీకి కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే లలితకుమారి పొత్తు ధర్మాన్ని పాటించాలని వారు కోరారు.

కొవిడ్ పరీక్షలకు ఏర్పాట్లు

రాజాం, జూన్11 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆసుపత్రిలో కొవిడ్ పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్టు ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఎం.కోటీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమికంగా నిర్వహించే కొవిడ్ రేపిడ్ టెస్ట్‌లకు అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

● రూ.5కే రోజూ వేలాది మందికి ఆహారం

ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్







అన్నా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న దృశ్యం

పాలకొండ/పార్వతీపురం టౌన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): వివిధ పనుల నిమి త్తం జిల్లా కేంద్రానికో... డివిజన్ కేంద్రానికో వెళ్లే పేదలు అక్కడ సకాలంలో పనులు పూర్తి కాక.. పొట్ట నింపుకోవడానికి రూ.వంద పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి నిరుపేదల ఆకలిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో ఏర్పా టు చేసిన అన్న క్యాంటీన్లు సత్ఫలితాలనిస్తున్నాయి. విజయనగరంలో 6, పార్వతీ పురం మన్యం జిల్లాలో 3 అన్నక్యాంటీన్లు ఉన్నాయి. వీటిలో నాణ్యమైన ఆహారాన్ని కేవలం రూ.5కే అందజేస్తూ... పేదల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. రోజువారీ వేతన దారులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి డివిజన్, జిల్లా కేంద్రాలకు అవసరాలపై వచ్చిన వారు ఈ క్యాంటీన్లలో అతి తక్కువ ధరకే సంపూర్ణ ఆహారాన్ని పొంద గలుగుతున్నారు.

● పార్వతీపురంలో...

రూ. 5కే అల్పాహారం, భోజనాన్ని అంది స్తున్న అన్న క్యాంటీన్‌లో రోజూ వెయ్యి మంది వరకు పేదలు ఆకలి తీర్చుకుంటున్నారు. ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు అల్పాహారం, మధ్నాహ్నం 12 నుంచి 2 గంటల వరకు భోజనం అందిస్తున్నారు. అలాగే రాత్రి 7 నుంచి రూ.8.30 గంటల వరకు భోజనం పెడుతు న్నారు. మన్యం జిల్లా కేంద్రానికి వివిధ పనులపై వచ్చే సుమారు వెయ్యి మంది వరకు అన్న క్యాంటీన్ ఆకలి తీరుస్తోంది. అంతే కాకుండా 8 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తోంది.

రూ.5కే ఆకలి తీరుతోంది..



ప్రస్తుత రోజుల్లో రూ.5 ఇస్తే బయట బిస్కెట్ కూడా దొరక డం లేదు. నాణ్యమైన సంపూర్ణ ఆహారాన్ని రూ.5కే అంది స్తుండడంతో ఆనందంగా ఉంది. రూ.5తోనే ఆకలి తీర్చుకొనే అవకాశం ఈ క్యాంటీన్ ద్వారా కలుగుతోంది. అందుకు సంతోషంగా ఉంది.

-నిమ్మక పద్మ, కొత్తఊరు

ప్రతిరోజూ ఇక్కడే భోజనం..



అన్నా క్యాంటీన్ ప్రారంభం నుంచి ప్రతిరోజూ మూడు పూటలా ఇక్కడే అన్నం తినగలుగుతున్నాం. కేవలం రూ.15కే మూడుపూటలా మంచి భోజనం దొరుకుతోంది. కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.

-రాము, నెయ్యిలవీధి, పాలకొండ

సాలూరులో త్వరలో అందుబాటులోకి...

సాలూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో సాలూరు తహసీల్దార్ కార్యాలయం సమీపంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి తలపెట్టింది. గత ఏడాది ఆగస్టు 14న దీని కోసం రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి భూమి పూజ చేశారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి కానుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇది పూర్తయితే సాలూరు పట్టణంలో ఉన్న అనేక మంది కార్మికులు, విద్యార్థులతో పాటు పట్టణ పరిసరాల్లో ఉన్న అనేక గ్రామాలకు చెందిన గిరిజనులకు ఎంతగానో లబ్ధి చేకూరనుంది.

గిరిశిఖరానికి కంటైనర్ ఆసుపత్రి

సాలూరు రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గతంలో గిరిశిఖరాన ఉన్న గిరిజనుల కు అనారోగ్యం చేస్తే వైద్య సేవల కోసం డోలీమోతలతో కొండ దిగాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం రాకతో ఆ కష్టాలు కొంతవరకు తప్పాయి. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఏవోబీలో గిరిశిఖర గ్రామం కరడవలసలో కంటైనర్ ఆసుపత్రి (గిరి ఆరోగ్య కేంద్రం) ఏర్పాటు చేశారు. గిరిజనులకు వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చారు. గతేడాది నవంబరు 25న ప్రారంభించగా.. పది గ్రామాల్లో వేలాది మంది ప్రజలు వైద్యసేవలు పొందారు. 14 రకాల వైద్యపరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో ఉంచారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు చర్యలు చేపడుతున్నారు.

దారి లేని గ్రామాలకు ఫీడర్ అంబులెన్స్

ఏజెన్సీలో దారి లేని గిరిజన గ్రామాల ప్రజలకు తక్షణ వైద్యసేవలందించడానికి ఫీడర్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చారు. పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పరిధిలో 39 ఫీడర్ అంబులెన్స్‌లు సేవలందిస్తున్నాయి. గర్భిణులు, రోగులు, అస్వస్థతకు గురయ్యేవారిని సమీప పీహెచ్‌సీలకు తరలిస్తున్నాయి.

కోట్లాది రూపాయలతో రహదారులు

మారుమూల, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కోట్లాది రుపాయలు వెచ్చిస్తోంది. ఉపాధి నిధులతో 41 గ్రామాలకు ప్రయోజనం చేకూర్చే 35 రోడ్లు పూర్తి చేశారు. దాదాపు రూ 40 కోట్లకు పైబడి నిధులతో మరో 40 బీటీ రోడ్ల పనులు జరుగుతున్నాయి. ఈఐ గ్రాంట్ రూ. 23 కోట్లతో పది రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. ఆర్టికల్ 275 కింద రూ. 20 కోట్లతో పది రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ నిధులతో కోట్లాది రూపాయలతో జిల్లాలో రోడ్లు, వివిధ భవనాలు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

పర్యాటకానికి పెద్దపీట

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే ఆడలి వ్యూపాయింట్, వివిధ పర్యాటక ప్రదేశాలు, జలపాతాల వద్ద అభి వృద్ధి పనులు చేపట్టారు. లొద్ద జలపాతం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టారు. శిఖపరువు జలపాతం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో గిరిజనులకు స్థానికంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో సత్యనారాయణ (ఫైల్)

భోజనంలో నాణ్యత.. అదే ప్రభుత్వ ప్రత్యేకత

● విద్యార్థులకు ప్రత్యేక మెనూ
● మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం

గరుగుబిల్లి/కురుపాం రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. దీంతో ముందుగానే మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అనుగుణంగా మార్పులు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాణ్యత లోపించిన బియ్యాన్ని పాఠశాలలకు తరలించేవారు. కేటాయించిన మేరకు నాశి రకం బియ్యాన్ని మధ్యాహ్న భోజన నిర్వాహకులు వండి పెట్టేవారు. మెనూ సక్రమంగా లేకపోవడంతో అధికశాతం విద్యార్థులు ఇంటి నుంచి భోజనాన్ని తెచ్చుకొనేవారు. మన్యం జిల్లాకు సంబంధించి 1,583 పాఠశాలల్లో సుమారు 1.20 లక్షల మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భోజన పథకంలో మార్పులు చేశారు. దీనికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా నామకరణం చేశారు. విద్యార్థులకు అనుగుణంగా పథకం నిర్వహించాలని ప్రత్యేక ఆదేశాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జారీ చేశారు. దీని ప్రకారం ప్రత్యేక మెనూ సిద్ధం చేశారు. ఆమేరకు భోజనం అందించనున్నారు.

సన్న బియ్యంతో...

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఈ నెల నుంచి సన్నబియ్యాన్ని అందించనున్నారు. మన్యం జిల్లాకు సంబంధించి 490 టన్నులు కేటాయించారు. 19,572 ప్యాకెట్లుగా తయారు చేశారు. సన్న బియ్యాన్ని డీలర్ల ద్వారా కాకుండా జీసీసీ గోదాముల నుంచి నేరుగా స్కూళ్లకు పంపే ఏర్పాట్లను ప్రభుత్వం చేసింది. బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్, ఓటీపీ విధానంతో కన్‌ఫర్మ్ చేసుకున్నాక వినియోగించేటట్లు ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం మొత్తం పిల్లలకు ఒకే రకం మెనూ అమలు చేయగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని జోన్లుగా విభజించి..పిల్లల అవసరాలకు అనుగుణంగా మెనూను రూపొందించింది. 1-5 తరగతులు చదివే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.5.88, 6-10 తరగతులు చదివే పిల్లలకు రూ. 8.57 వంతున ప్రభుత్వం వెచ్చిస్తోంది. కురుపాం మండలంలో మొత్తం 161 స్కూళ్లలో 4,226 మంది పిల్లలు గత విద్యా సంవత్సరంలో మధ్యాహ్న భోజనం చేసినట్టు మండల విద్యాశాఖాధికారి ఎన్.సత్యనారాయణ తెలిపారు.

మెనూ ఇలా...

- సోమవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చక్కీ
- మంగళవారం అన్నం, గుడ్డు కూర, రసం, రాగి జావ,
- బుధవారం వెజ్ పులావ్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చక్కీ,
- గురువారం అన్నం, సాంబారు, గుడ్డు కూర, చక్కీ,
- శుక్రవారం పులిహోరా, చట్నీ, గోంగూర, కూరగాయల కూర, ఉడికించిన గుడ్డు, చక్కీ,
- శనివారం అన్నం, కూరగాయల కూర, రసం, తీపి పొంగలి, రాగి జావ.

ప్రజల కోసం 'మనమిత్ర'

● సెల్‌ఫోన్‌లో అనేక సేవలు
● వాట్సాప్ ద్వారా సమాచారం



వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సచివాలయ సిబ్బంది

సీతంపేట రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు వివిధ రకాల సేవలను సెల్‌ఫోన్ ద్వారా అందిచేందుకు కూటమి ప్రభుత్వం కొత్త కార్యక్రమా నికి శ్రీకారం చుట్టింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 13 శాఖల పరిధిలో 250కిపైగా సేవలను ప్రజలకు అంది స్తోంది. 'మనమిత్ర' పేరుతో వీటిని అందిస్తోంది. వీటి లో పోలీసు, రెవెన్యూ, విద్య, పరివాహన సేవలు, టీటీ డీ, అన్న క్యాంటీన్, మైన్స్ అండ్ భౌగోళిక, దేవాల యాల బుకింగ్స్, ఏపీఎస్‌ఆర్‌టీసీ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, విద్యుత్, పురపాలక, ఆరోగ్యకార్డుల సేవలను 'మనమిత్ర' ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. ఈ సేవలపై గిరిజన ప్రాంతాల్లో అవగాహన లోపం కనిపిస్తోంది. దీంతో సచివాలయ సిబ్బంది 'మనమిత్ర' సేవలపై గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడిప్పుడే ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. దీనిలో భాగంగా నిరక్షరాస్యుల కోసం వాయిస్ మెసేజ్ ద్వారా పనిచేసేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను ఏర్పాటు చేశారు.

కార్యాలయాల చుట్టూ తిరగకుండా...

గతంలో ఏదైనా ప్రభుత్వ శాఖ సేవలు పొందా లంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం తీసు కొచ్చిన మనమిత్ర వాట్సాప్ నెంబర్ ద్వారా పౌరులు సెల్‌ఫోన్ ద్వా రా సులువుగా సేవలు పొందే అవకాశం లభి స్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల సర్టిఫికెట్లను కూడా రోజుల వ్యవధి లోనే అందుకునే అవ కాశం ఉంది. దీంతో రోజురోజుకూ దీనికి ఆదరణ పెరుగుతోంది.

విద్యార్థులకు ఎంతో మేలు..

కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతోంది. ఇటీవల కాలంలో వివిధ రకాల పోటీ పరీక్షలకు హాజరైన విద్యార్థులు మనమిత్ర ద్వారా అనేక సేవలను వినియోగించుకున్నారు. వారికి కావాల్సిన సమాచారంతో పాటు సర్టిఫికెట్లను కూడా డౌన్‌లోడ్ చేసుకొని సేవలు పొందారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

మన్యం జిల్లాలో ఇలా...

పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా జనవరి 2వ తేది నుంచి నేటి వరకు 14 శాఖల పరిధిలో 979 మంది మనమిత్ర యాప్ ద్వారా వినతులు సమర్పించారు. వీటిలో అనుకున్న సమయానికి పరిష్కరించినవి 719 వరకు ఉన్నాయి. కాలపరిమితి దాటినవి 6 కాగా, సేవల పరిశీలనలో 151 ఉన్నాయి. మరో 16 సేవలను నిర్ణీత సమయంలోగా పరిష్కారం కావలసి ఉంది. 87 తిరస్కరణకు గురయ్యాయి. వాట్సాప్ ద్వారా సేవలు పొందుతున్న వారిలో ఎక్కువగా యువతే ఉండడం గమనార్హం.

రైతు మోములో ఆనందం

● ధాన్యం డబ్బుల చెల్లింపులో వేగం

పాలకొండ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నదాతలకు అనుకూలమైన నిర్ణయాలు తీసు కుంది. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలు పూర్తికాకముందే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేలా ప్రభు త్వం చర్యలు చేపట్టింది. దీంతో రైతుల మోము ల్లో ఆనందం వెల్లివిరిసింది. మన్యం జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 24 వేల 292.200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. 37,491 మంది రైతుల నుంచి ఈ ధాన్యం సేకరించింది. మొత్తం రూ.515.87 కోట్లను రైతులకు సకాలంలో చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. పంటను కొనుగోలు చేసి... గంటల వ్యవధిలోనే నగదు జమ చేయడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గంటల వ్యవధిలోనే నగదు జమ..

ఈ ఏడాది ఖరీఫ్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా నేను ధాన్యం విక్రయించాను. ధాన్యం మిల్లుకు పంపించిన గంటల వ్యవధిలోనే నా ఖాతా లో నగదు జమయింది. కూటమి ప్రభుత్వం రైతుల కష్టాన్ని గుర్తించింది.

-పి.చంద్రరావు, కొండాపురం

మన్యంలో ప్రగతి పరుగులు

(3వ పేజీ తరువాయి)

వారు మొత్తం 52,062 మంది. ఉచితంగా అందించిన సిలిండర్లు 1,22,382. వీరి ఖాతాల్లో రూ.నాలుగు కోట్ల పది లక్షల 87 వేల 653 నగదు జమ చేశారు.

ఇసుకా ఉచితమే

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఉచితంగా ఇసుక అందించి సామాన్య, మధ్యత రగతి వర్గాలకు కొండంత అండగా నిలిచింది. టన్ను ఇసుకను నామమాత్రంగా రూ.609కి అందిస్తున్నారు. ప్రభుత్వ ఫీజు లేదు. సీనరేజ్, నిర్వహణ ఖర్చులనే వసూలు చేస్తున్నారు. జిల్లాలో మూడు స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి ఇసుక కొరత లేకుండా నిర్మాణదారులకు అం దించారు. దీంతో నిర్మాణాలు ఊపందుకున్నా యి. వేలాది కార్మికులకు ఉపాధి మెరుగయ్యేలా చేశారు. పల్లెపండుగ పేరిట జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సీసీ కాలువలు, రహదారుల నిర్మాణం చేపట్టారు.

రైతుల్లో ఆనందం

కూటమి ప్రభుత్వం రైతుల్లోనూ సంతోషం నింపింది. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేసింది. జిల్లాలో 2,24,292 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. మొత్తం 37,491 మంది రైతుల ఖాతాల్లో రూ.517 కోట్లు జమ చేసింది.

నిరుద్యోగుల్లో సంతోషం

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రస్తుతం మెగా డీఎస్సీని నిర్వహిస్తోం ది. ఉమ్మడి జిల్లాలో 583 పోస్టులను భర్తీ చేయనున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదు. సరిగ్గా 2024 ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేశారు. కొద్దిరో జులకే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో డీఎస్సీ నిలిచిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మెగా డీఎస్సీని ప్రకటించడంతో అ భ్యర్థుల్లో ఆనందం నెలకొంది. వీటితో పాటు అన్నక్యాంటీన్లతో రూ.15కే మూడుపూటలా పేదవాడి కడుపు నిండుతోంది. త్వరలో అన్నదాతా సుఖీభవ, తల్లికివందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను పట్టాలు ఎక్కించనుంది.

ఆసుపత్రుల్లో వసతులను మెరుగుపర్చాలి

పార్వతీపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల ను మెరుగుపర్చాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు డీఎంహెచ్‌వో భాస్కరరా వుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువయ్యే పరిస్థితి ఉందని, ప్రజలు రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై డీఎంహెచ్‌వో స్పందిస్తూ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. సీపీఎం నాయకులు గంగునా యుడు, బీవీ రమణ, జీవీ రమణ, ఇందిర పాల్గొన్నారు.

నేడు, రేపు ఆర్టీసీ బస్‌పాస్‌లకు బ్రేక్

సాలూరు రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యో తి): ఆర్టీసీ బస్‌పాస్‌లను ఈనెల 12, 13 తేదీల్లో జారీ చేయబోమని సాలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బీఎస్ఎన్ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ బస్‌పాస్‌ల జారీ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పనులు జరుగుతు న్నాయన్నారు. అందువల్ల ఈ రెండు రోజులూ పాస్‌జారీకి వీలుకాదని చెప్పారు. బస్‌పాస్‌ల కోసం ఈనెల 14న రావాలని కోరారు.

జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఏడీ పర్యటన

పార్వతీపురం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకు డు డా.అనీల్‌కుమార్ బుధవారం పార్వతీపు రం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈసంద ర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యా లయం లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. డీఎం హెచ్‌వో భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు పి.జగన్మోహన్, ఎం.వినోద్, పిఎల్.రఘుకు మార్, సీతంపేట ఐటీడీఏ డిప్యూటీ డీఎంహె చ్‌వో విజయపార్వతి పాల్గొన్నారు.

ఎండీయూ వాహనాలను పునరుద్ధరించాలి

బలిజిపేట, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఎండీ యూ వాహనాలను పునరుద్ధరించాలని కోరు తూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాల యం ఎదుట పలువురు నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రత్నకుమారికి వినతిపత్రం అందజేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

● సంచార పశు వైద్య సేవా ఉద్యోగులు

బెలగాం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాజకీయ కక్షతో తమను అక్రమంగా తొలగించడం దుర్మార్గమైన చర్యని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సంచార పశు వైద్య సేవా పథకం ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వారు స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ మద్దతు తెలిపారు. జిల్లాలో 24 మంది ఉద్యోగులు సంచార పశు వైద్య సేవా పథకంలో పని చేస్తున్నారని, వారిలో కొంతమందిని రాజకీయ ఒత్తిడితో అక్రమంగా ఉద్యోగంలో నుంచి తొలగించి, మరొకరిని నియమించడం ఎంతవరకు సమంజసమని ఉద్యోగులు ప్రశ్నించారు.

నిర్మాణ పనుల వేగవంతానికి కృషి

సీతంపేట రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో నిర్మాణ పనులు వేగవంతమయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తానని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఈఈ కేవీఎస్ఎన్ కుమార్ తెలిపారు. సీతంపేట గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఈఈగా బుధవారం బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా రహదా రుల సమస్య ఉంటుందని, ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి న అవసరం ఉందన్నారు. ఆయనతో పాటు డీఈ సింహాచలం ఉన్నారు.

బిల్లమడలో ఆందోళన

సీతంపేట రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): బిల్లమడ సమీపంలోని స్థలంలో ఓ భూ యజమాని రక్షణగా వేసుకున్న కంచెను గిరిజనులు తొలగించేందుకు ప్రయత్నించడంతో ఆందోళన మళ్లీ మొదలైంది. బుధవారం బిల్లమడ స్థలంలో గిరిజనులు కంచెను తొలగిస్తున్నారనే సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వై.అమ్మన్నరావు తన సిబ్బంది తో కలిసి గ్రామానికి చేరుకుని అక్కడ గిరిజనులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నప్పటికీ పోలీసులు సంయమనం పాటించడంతో గిరిజనులు శాంతించారు.

జాబ్‌మేళాలో 54 మంది ఎంపిక

సీతంపేట రూరల్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): స్థానిక వైటీసీ కేంద్రంలో బుధవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. 168మంది హాజరు కాగా, 54మం దిని ఎంపిక చేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఐటీఐ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, సీడప్ సిబ్బంది పాల్గొన్నారు.